తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
20 మే 2026
పేజీలు : 8
Follow :

# రామగుండం వైభవాన్ని తిరిగి తెస్తాం: ఎమ్మెల్యే

## రూ.7.30 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన: రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం నగరం విద్య, వైద్య,ఉపాధి కల్పనా కేంద్రం గా అభివృద్ధి చెందుతున్నదని శాసన సభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో 31, 32 , 33, 35,36,37,38,39, 40,43, 44,45, 50,53,55,60 తదితర డివిజన్ లలో డి. ఎం.ఎఫ్.టి నిధులు రూ 7.30 కోట్లతో ప్రతిపాదించిన పలు అభివృద్ధి పనులకు మేడిపల్లి రోడ్ లో మంగళ వారం నిర్వహించిన కార్యక్రమనీలో మేయర్ మహంకాళి స్వామి తో కలిసి శిలా ఫలకం ఆవిష్కరించి ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం తెలంగాణ రాష్ట్రంలోనే ఒక అద్భుత నగరం గా రూపు దిద్దుకుంటున్నదని అన్నారు. ఓపెన్ కాస్ట్ కారణంగా మేడిపల్లి ప్రాంతనీ కోల్పోయిన వైభవాన్ని తిరిగి తేవడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు , సువిశాలమైన రహదారులు , అన్ని మౌలిక వసతుల కల్పన తో పాటు మూత పడిన ఓపెన్ కాస్ట్ లో పంపింగ్ స్టోరేజ్ తో విద్యుత్ తయారు చేసే పరిశ్రమ సింగరేణి ద్వారా స్థాపించనున్నామని అన్నారు . భవిష్యత్తులో ఈ ప్రాంత భూములకు మరింత డిమాండ్ పెరగడంతో పాటు ఉపాధి కల్పన



లభిస్తుందని అన్నారు. డబల్ బెడ్ రూమ్ లకు పది కోట్ల రూపాయలు వెచ్చించి సకల సదుపాయాలు కల్పించి ఉపయోగంలోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. పి , కె. రామయ్య కాలనీ లో కూడా రెండేళ్ల కాలంలో విశాల రహదారులతో పాటు సకల సౌకర్యాలు కల్పించామని అన్నారు . ఈ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిపై పై ప్రత్యేక దృష్టి సారించాలనే ఉద్దేశ్యంతో ఇరవై డివిజన్ లకు చెందిన కార్యక్రమానికి మేడిపల్లి గ్రామనీలో వేదిక ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రామగుండం నగరాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు మంత్రులు , అధికారులు సహకరిస్తున్నారని అన్నారు. ఆరు గ్యారంటీలతో పాటు త్వరలోనే ప్రతి కుటుంబానికి ఐదు లక్షల రూపాయల బీమా పథకం కూడా అమలు చేయనున్నారని అన్నారు. అర్హులందరికీ చేయూత ఫించన్లు అందుతాయని అన్నారు. ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి స్వంత ఇంటి కల **మిగతా 2లో**



## రంగాపూర్ లోని దాన్యం గోదాములను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

### - మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల నుండి నేరుగా ఐ జి గోదాంకు మొక్కజొన్న తరలింపు

పెద్దపల్లి,మే 19(జనంసాక్షి) :
జిల్లాలో ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన మొక్కజొన్న నిల్వ కోసం ప్రస్తుతం అందుబాటులో ఉన్న గోదాములకు అదనంగా పెద్దపల్లి మండలం రంగాపూర్‌లో గల ఐజి గోదాంలో 5 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యాన్ని సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లి మండలంలోని రంగాపూర్‌లో గల ధాన్యం గోదాములను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రేపటి నుంచి పెద్దపల్లి జిల్లాలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల నుంచి రంగాపూర్ ఐజి గోదాంకు మొక్కజొన్న తరలింపు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిల్వ ప్రక్రియలో ఎలాంటి అంతరాయం కలగకుండా తగినంత హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.మొక్కజొన్న కొనుగోలు, రవాణా, నిల్వ ప్రక్రియలను సమన్వయంతో నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. గోదాముల వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించి నిల్వ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతే లక్ష్యంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్

## ○గోదావరిఖని 1 టౌన్ పోలీసుల అవగాహన కార్యక్రమం.. ○40 ద్విచక్ర వాహనాలపై చర్యలు..

**గోదావరిఖని, జనంసాక్షి :**
సమాజంలో నేరాలను అరికట్టడం, ప్రజల్లో భద్రతా చైతన్యం పెంపొందించడం లక్ష్యంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామని గోదావరిఖని 1 టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పోలీసులు నిరంతరం ప్రజలతో మమేకమై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.
మంగళవారం సాయంత్రం గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వినోబా నగర్, రెల్లివాడ, లెనిన్ నగర్ ప్రాంతాల్లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసులు ఆయా కాలనీల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. వాహనాల పత్రాలను పరిశీలించి, సరైన పత్రాలు లేని 40 ద్విచక్ర వాహనదారులపై జరిమానాలు విధించారు.ఈ సందర్భంగా సీఐ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ, యువత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రత్యేక అవగాహన కల్పించినట్లు తెలిపారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, కుటుంబ భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని యువతకు సూచించారు.అలాగే ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలను అప్రమత్తం చేశారు. తెలియని వ్యక్తులు పంపే లింకులను ఓపెన్ చేయవద్దని, ఓటీపీలు, బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం పిన్ నంబర్లు మరియు వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. సోషల్ మీడియా ద్వారా జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.సోషల్ మీడియా వేదికగా మహిళలు, బాలికలను వేధించే వారిపై కఠిన



చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫోటోలను మార్ఫింగ్ చేసి అసభ్యకర పోస్టులు చేయడం, అభ్యంతరకర సందేశాలు పంపడం వంటి చర్యలు చట్టరీత్యా శిక్షార్హమని స్పష్టం చేశారు.ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల నేరాల నియంత్రణలో ప్రజలకు, పోలీసులకు ఎంతో సహకారం అందుతుందని తెలిపారు. ప్రజలు పోలీసులతో సమన్వయం చేసుకుని అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాల గురించి వెంటనే సమాచారం అందించాలని కోరారు.ఇటీవల రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వాహనదారులు హెల్మెట్ ధరించడం, వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు వెంట ఉంచుకోవడం తప్పనిసరి అని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇచ్చి రోడ్లపైకి పంపవద్దని తల్లిదండ్రులకు హెచ్చరించారు.వేసవి సెలవుల సందర్భంగా ఊర్లకు వెళ్లే కుటుంబాలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, విలువైన వస్తువులను ఇంట్లో వదిలి వెళ్లవద్దని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, ఆసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ స్పష్టం చేశారు.ప్రజల సంరక్షణ, భద్రత కోసం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐలు రమేష్, మనోహర్, అనూష, ఎన్‌టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్, అంతర్గాం ఎస్ఐ వెంకటస్వామి, స్పెషల్ పార్టీ సిబ్బంది, స్థానిక పోలీసులు పాల్గొన్నారు

## బక్రీద్ పండుగ సందర్భంగా పీస్ కమిటీ సమావేశం నిర్వహణ

**కామారెడ్డి ప్రతినిధి, మే 19 (జనంసాక్షి)**
ఈ నెలలో రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకుని జిల్లా శాంతి భద్రతలు, పండుగ ఏర్పాట్ల పై సమీక్షించేందుకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బక్రీద్ పండుగను సామరస్య వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.మసీదులు, ఈద్గాలు పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ నియంత్రణ వంటి ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పండుగ సందర్భంగా ప్రజలు పరస్పర సహకారంతో, సామాజిక బాధ్యతతో వ్యవహరించి శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నరసింహ రెడ్డి , అదనపు కలెక్టర్ విక్టర్ , మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు, మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# రామగుండం వైభవాన్ని తిరిగి తెస్తాం: ఎమ్మెల్యే

నెరవేరుస్తామని అన్నారు.
రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ ఎన్ టి సి సి సంస్థ ప్రభావిత ప్రాంతం లో ఖర్చు పెట్టాల్సిన సి ఎస్ ఆర్ నిధులు ఇతర ప్రాంతాలకు తరలి పోతుంటే గతంలో ఉన్న ప్రజా ప్రతినిధులు పట్టించు కోలేదని అన్నారు. రాజ్ ఠాకూర్ ఎం ఎల్ ఎ అయిన తరువాత సి ఎస్ ఆర్ నిధులతో పాటు అనేక నిధులు వెచ్చించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. భూ నిర్వాసితులు , పేదలకు న్యాయం జరగాలని ఎం ఎల్ ఎ ఎప్పుడూ ఆలోచిస్తూ ఉంటారని అన్నారు. ఎన్ టి పి సి లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఎం ఎల్ ఎ గా రాజ్ ఠాకూర్ ఎన్నికయిన తరువాతనే ప్రారంభం అయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ , ఎస్ ఇ గురువీర , కార్పొరేటర్లు సాహెదా ఆసిఫ్ పాషా , మీర్జా ఫజల్ బేగ్ , వెంగళ బాపు , మెరుగు భూ లక్ష్మీ , కొలని కవిత , కంకణాల మౌనిక , స్వప్న ప్రియ , మానస , ధూళి కట్ట సతీశ్ , ముస్తఫా , తాళ్ల పెల్లి యుగంధర్ , ఎం ఆర్ ఓ రవీందర్ , వివిధ విభాగాల అధికారులు , తదితరులు పాల్గొన్నారు. 2. నగరం అభివృద్ధి చెందుతున్న క్రమంలో ఇక్కడి నుండి ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళిన వారంతా మళ్ళీ తిరిగి రావాలని రామగుండం ఎంఎల్ఎ ఎం ఎస్. రాజ్ ఠాకూర్ పిలుపు నిచ్చారు . డి ఎం ఎఫ్ టి నిధులు రూ 1.80 కోట్లతో రామగుండం 30 వ డివిజన్ లో పవర్ హౌజ్ నుండి మజీద్ టర్నింగ్ వరకు పాత ఎ .సి. పైప్ లైన్ తొలగించి కొత్త పైప్ లైన్ వేసే పనులకు మేయర్ మహంకాళి స్వామితో కలిసి ఆయన మంగళ వారం మజీద్ కార్నర్ వద్ద శంఖుస్థాపన చేశారు. ఈ సంధర్భం గా ఆయన మాట్లాడుతూ మౌళిక వసతుల కల్పన , ఇంటి గ్రేటెడ్ స్కూల్ , ప్రభుత్వ పాట శాల నూతన భవనం , గ్రంధాలయం తదితర అభివృద్ధి పనులు సుమారు వెయ్యి కోట్ల రూపా యలతో పాటు పదహారు వేల కోట్ల రూపాయ లతో విధ్యుత్ కర్మాగారం నిర్మాణ పనులు కూడా త్వరలో ప్రారంభం కానున్న దృష్ట్యా రామగుండం ప్రాంతం భవిష్యత్తులో ప్రదాన కేంద్రం అవుతుందని అన్నారు. ఉపాధి అవకాశాలు కల్పించి పది మందికి అన్నం పెట్టిన ఈ ప్రాంతాన్ని మళ్ళీ ఆ వైభవం వచ్చేలా చేసి పుట్టిన ఊరు రుణం తీర్చుకుంటానని అన్నారు. భవిష్యత్ పట్టణ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రదాన రహదారులు వెడల్పు చేయడం జరుగుతున్నదని అన్నారు. రోడ్డు వెడల్పు లో భాగంగా దుకాణాలు కోల్పోయిన వారు ఎవరూ చింతించ వలసిన అవసరం లేదని వారు పక్కా భవనం నిర్మించుకోవడానికి సహకారం అందజేస్తామని అన్నారు. అన్ని ప్రాంతాల నుండి రామగుండం కు సులభమైన రవాణా సౌకర్యం ఏర్పడితే క్రమేపీ అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాబోయే రెండేళ్ల కాలంలో అనుకున్న పనులు అన్నీ పూర్తి చేసి రామగుండం నగరాన్ని అద్భుత నగరం గా తీర్చిదిద్దుతామని అన్నారు.
నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ ఎం ఎల్ ఎ తనకు జన్మ నిచ్చిన ఊరును అభివృద్ధి చేసుకోవాలనే తలంపుతో రామగుండం కు ఇతర డివిజన్ ల కంటే ఎక్కువగా ప్రత్యేకంగా నిధులు కేటాయించారని అన్నారు. తద్వారా గత రెండేళ్ల కాలంలో రామగుండం రూపు రేఖలు మారిపోయాయని అన్నారు. దూర దృష్టితో , ప్రణాళికా బద్దంగా రామగుండం అభివృద్ధికి ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని పని చేయడం జరుగుతుందని అన్నారు. బి పవర్ హౌజ్ నుండి రామగుండం పట్టణానికి విశాల మైన రోడ్లు , స్టార్మ్ వాటర్ డ్రెయిన్ , రైల్వే స్టేషన్ ఎదుట షాపింగ్ కాంప్లెక్స్ ఇందుకు నిదర్శన మని అన్నారు. రామగుండం ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ఆయనను కడుపు లో పెట్టి చూసుకోవల్సిన భాధ్యత ఇక్కడి ప్రజలపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాత పెల్లి ఎల్లయ్య , స్థానిక కార్పొ రేటర్ ఇసంపెల్లి అంజయ్య , అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె, అరుణ శ్రీ , ఎస్ ఇ గురువీర పాటు కార్పొరేటర్లు సిరిశెట్టి సతీష్ , వడ్లూరి రవి , చిదురాల నాగరాజు , నాయకులు సలీం , మహమ్మద్ , వాజీద్ ఖాన్ , ఎం ఆర్ ఓ రవీందర్ ప్రభుత్వ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమ ఏర్పాట్లపై సమీక్ష

కామారెడ్డి ప్రతినిధి( జనంసాక్షి )
ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించనున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు.మంగళవారం మినీ కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడుతూఈ నెల 22-05-2026 తేదీన ఉదయం 10.00 గంటలకు కామారెడ్డి పట్టణంలోని సత్య కన్వెన్షన్ హాల్, హౌసింగ్ బోర్డ్ కాలనీలో జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో .ఇప్పటివరకు నిర్వహించిన థీమాటిక్ వీక్స్‌కు సంబంధించిన శాఖల కార్యక్రమాలు, సాధించిన విజయాలను ఇన్ఫోగ్రాఫిక్ ప్రజెంటేషన్‌తో కూడిన ఖఖు రూపంలో సిద్ధం చేసి, సీపీఓ కార్యాలయానికి సాఫ్ట్ కాపీతో పాటు హార్డ్ కాపీలు సమర్పించాలని అధికారులకు సూచించారు.జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, సాధించిన పురోగతిని సమగ్రంగా ప్రదర్శించేలా శాఖలు నివేదికలు సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సంచలనం సృష్టిస్తున్న బండి సాయి భగీరథ్ ఫోక్సో కేసు

**○ఎంపీ బండి సంజయ్ కుమార్, ఆయన ఐటీ వింగ్ అనుచరుల పై కరీంనగర్ 1టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు.**

**○యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వి.శ్యాంసుందర్ రెడ్డి**



**కరీంనగర్ బ్యూరో, మే 19 (జనంసాక్షి) :**
హైదరాబాద్‌లోని పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఒక తీవ్రమైన పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న బండి సాయి భగీరథ్‌ను చట్టం నుండి రక్షించడానికి, ఆయన తండ్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ తన రాజకీయ రౌడీయిజం, అధికార బలంతో వ్యవహరిస్తున్న తీరుపై తెలంగాణ యూత్ కాంగ్రెస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వి. శ్యాంసుందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో స్టేషన్ హౌస్ ఆఫీసర్ కి ఒక సమగ్రమైన లిఖితపూర్వక ఫిర్యాదును అందజేశారు.?ఈ సందర్భంగా వి. శ్యాంసుందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... కోర్టు ముందస్తు బెయిల్ తిరస్కరించినప్పటికీ, లుకౌట్ నోటీసులు జారీ చేసినప్పటికీ, ఎంపీ బండి సంజయ్ కుమార్ తన అధికార బలంతో నిందితుడిని దాదాపు 24 గంటల పాటు పోలీసులకు దొరకకుండా దాచిపెట్టారని ఆరోపించారు. ఈ సమయంలోనే డిజిటల్ సాక్ష్యాలను ధ్వంసం చేసే కుట్రలు జరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు.మరింత ఘోరమైన విషయం ఏంటంటే, బండి సంజయ్ ఐటీ వింగ్, ఆయన అనుచరులు సామాజిక మాధ్యమాల (సోషల్ మీడియా) వేదికగా 17 ఏళ్ల మైనర్ బాధితురాలి వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు, గుర్తింపును లీక్ చేస్తూ, ఆమె మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. అంతేకాకుండా, ఈ కేసును విచారిస్తున్న న్యాయమూర్తి కోర్టు రూమ్‌లో అడిగిన ఒక సాధారణ ప్రశ్నను సామాజిక మాధ్యమాల్లో తప్పుగా వక్రీకరిస్తూ, న్యాయవ్యవస్థను బ్లేమ్ చేసేలా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని డిజిటల్ సాక్ష్యాలను పోలీసులకు సమర్పించారు. ఈ అక్రమాలకు పాల్పడిన బండి సంజయ్ కుమార్, ఆయన ఐటీ వింగ్ అనుచరుల పై భారతీయ న్యాయ సంహిత పోక్సో చట్టాల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేసి, తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, ఈ కేసులో నిజా నిజాలు బయటకు తెస్తున్నందుకు తమకు ఎంపీ వర్గం నుండి ప్రాణహాని ఉందని, తనకు, బాధితురాలి కుటుంబానికి తగిన పోలీస్ ప్రొటెక్షన్ కల్పించాలని కోరారు. ఈ ఫిర్యాదు సమర్పణ కార్యక్రమంలో శ్యాంసుందర్ రెడ్డి కి మద్దతుగా సీనియర్ యూత్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ రహమాన్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆశీష్ రెడ్డి, కరీంనగర్ సిటీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బుర్ర రాహుల్ గౌడ్, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఈరావత్రి రాజశేఖర్ కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

**ఆర్మూర్,మే 19 (జనంసాక్షి):**



ఆర్మూర్ పట్టణంలోని ఈ ఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో ఫౌండేషన్ చైర్మన్, సిఎ ఈరవత్రి రాజశేఖర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు ,ప్రముఖులు జన్మదినం సందర్భంగా శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.తన అనుచర గణం,యూత్, కుటుంబీకుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు.బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా,తన రాజకీయ ప్రణాళికను త్వరలోనే ప్రజల ముందు ఉంచుతానని పలువురుతో తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు తనకు అన్నివేళలా అండగా ఉండి ముందుకు నడిపిస్తున్నారని ఆయన తెలిపారు. ఫౌండేషన్ సభ్యులకు, అనుచర వర్గానికి, పలువురు యూత్ సంఘాలకు, జన్మదిన కార్యక్రమానికి పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు



## కూలీలు మృతి చెందడం బాధాకరం

అంతర్గాం, జనంసాక్షి:
పాలకుర్తి మండలం బయ్యారం గ్రామంలో బావిలో పని చేస్తున్న వారిపై ప్రమాదవశాత్తు మట్టి కుప్పలు పడిపోయి ఇద్దరు కూలీలు మృతి చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. విషయం తెలుసుకున్న రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయం అందించేలా చర్యలు తీసుకుంటామని వారికీ అండగా ఉంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి వారం రోజులు జైలు

**- నిజామాబాద్ ఎక్సైజ్ కోర్టు తీర్పు**

**- వివరాలు వెల్లడించిన ఇందల్వాయి ఎస్.ఐ. జి. సందీప్**



**ఇందల్వాయి, మే 19, ( జనంసాక్షి):**
మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరంగా కఠిన శిక్షలు తప్పవని ఇందల్వాయి సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్.ఐ) జి. సందీప్ హెచ్చరించారు. మండల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన ఒక వ్యక్తికి కోర్టు వారం రోజుల జైలు శిక్ష విధించినట్లు ఆయన పేర్కొన్నారు.ఎస్.ఐ తెలిపిన వివరాల ప్రకారం... వారం రోజుల క్రితం ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో డిచ్‌పల్లి మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన భూక్యా హరిచంద్ (45, తండ్రి: వసారామ్) మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు.పట్టుబడిన నిందితుడిని మంగళవారం నిజామాబాద్‌లోని స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ (రాజూశ్రీ. ఇలీఇతిబవ అనీబీతీబి) న్యాయమూర్తి అహ్మద్ గారి ఎదుట హాజరుపరిచారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి, నిందితుడికి 7 రోజులు జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. అనంతరం పోలీసులు నిందితుడిని జైలుకు తరలించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ జి. సందీప్ మాట్లాడుతూ.. తాగి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, దీనివల్ల అమాయకుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని, భవిష్యత్తులో తనిఖీలను మరింత తీవ్రం చేస్తామని స్పష్టం చేశారు.

### సాలూర ఎంఈవో రాజీ మంజూష ఆధ్వర్యంలో

# ఉపాధి హామీ పథకం లబ్ధిదారుల వద్ద బడిబాట

బోధన్, మే 19 ( జనంసాక్షి ) : సాలూర మండల కేంద్రంలోని పెద్ద చెరువులో కొనసాగుతున్న ఉపాధి హామీ పథకం లబ్ధిదారుల దగ్గర మండల విద్యాశాఖ అధికారిని రాజీమంజుష ఆధ్వర్యంలో బడిబాటను నిర్వహించారు. మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులను అధిక సంఖ్యలో చేర్పించేందుకు మండల విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. అందులో భాగంగా సాలూర గ్రామంలో గల పెద్ద చెరువు ఉపాధి హామీ పథక లబ్ధిదారుల దగ్గర బడిబాట కార్యక్రమం నిర్వహించి ఉపాధి కూలీలందరికీ కరపత్రాలను మండల విద్యాశాఖ అధికారిని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజీ మంజూష అందించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటుగా యోగ, కరాటే నేర్పించడం జరుగుతుందని అలాగే అగ్రికల్చర్ వేకేషనల్, ఐ. టి కంప్యూటర్ లాంటి కోర్సులతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని ఆమె కూలీలకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో లభిస్తున్న ప్రభుత్వ పథకాలను తల్లిదండ్రులకు వివరించడంతో పాటు ఉచిత పుస్తకాలు, నోటుబుక్స్, రెండు జతల దుస్తులు, మధ్యాహ్న భోజనం, 6 నుండి 10 వ తరగతి వరుకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులకు స్కాలర్ షిప్ ద్వారా లబ్ది పొందవచ్చని ఆమె వివరించారు. ఈ సందర్భంగాఉపాధి కూలీలు పాఠశాల ఎంతో బాగా పనిచేస్తుందని, మంచి ఫలితాలు వస్తున్నాయని ఇందుకు కారణమైన మండల విద్యాశాఖ అధికారిని రాజీ మంజూషను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విఠల్ కాంబ్లే, ఫీల్డ్ అసిస్టెంట్ సయ్యద్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.





### ఎరాజ్ పల్లిలో పుచ్చలపల్లి సుందరయ్య 41 వ వర్ధంతి

**బోధన్, మే 19 ( జనంసాక్షి ) :**
బోధన్ మండలం ఏరాజ్ పల్లి గ్రామంలో మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య 41 వ వర్ధంతి వేడుకలను కామ్రేడ్ బాలయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సభ్యులు ఏశాల గంగాధర్ మాట్లాడుతూ, పుచ్చలపల్లి సుందరయ్య నెల్లూరు జిల్లా అలగానిపాడులో జమిందారు కుటుంబంలో జరిపించినప్పటికీ తన పేరు నుండి సుందర రామిరెడ్డి నుండి సుందరయ్యగా మార్చుకున్నారన్నారు. దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీలను ఎర్రజెండాను బలోపేతం చేసి. వ్యవసాయ కూలీలు, రైతులు, కార్మికులు అట్టడుగు ప్రజల కోసం సేవ చేయడమే నిజమైన నివాళి అని, పుట్టుక, మరణం మధ్యలో జీవితకాలం మొత్తం కమ్యూనిస్టు పార్టీ కొరకు భారతదేశ ప్రజల కోసమే జీవించి ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల సాయిలు, ఆసరి లింగం, ప్రశాంత్, అశోక్, గంగారాం, పోశెట్టి, రాములు, డి సాయమ్మ, జి పద్మ, ఎస్ స్వరూప, ఎం గంగవ్వ, ఎస్ లక్ష్మి, ఎస్ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.



## పంట మార్పిడితోనే అధిక దిగుబడి సాధ్యం
## ఏవో అనూష

**ముస్తాబాద్ మే 19 (జనం సాక్షి)**
రైతులు భూసార పరీక్ష ఆధారంగా ఎరువుల యాజమాన్యం చేయడం, పప్పు జాతి పంటలతో పంట మార్పిడి, పచ్చిరొట్ట ఎరువుల సాగు ద్వారా అధిక దిగుబడితోపాటు నేల ఆరోగ్యాన్ని కూడా పెంచుకోవచ్చని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సిరిసిల్ల వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ పి మాధవి, రైతులకు సూచించారు. గూడెం గ్రామం లో ఏర్పాటు చేసిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా, డాక్టర్ పి మాధవి మాట్లాడుతూ భూసార పరీక్షలు తోపాటు సాగు నీటి పరీక్ష ప్రతి రైతు చేసుకోవాలని, మట్టి నమూనా ఎలా తీసుకోవాలో వివరించారు. నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తూ, బావి తరాలకు సారవంతమైన నేలలను అందించాలని సూచించారు. రైతులకు రైతులు వరి పంటలో సన్న రకాలను సాగు చేయవచ్చని, ఆర్ఎన్ఆర్ 15048,ఏఎన్ఎం ,1638, హెచ్ఎంటి సోనా, జైశ్రీరామ్ వంటి రకాలను సాగు చేయవచ్చు అని రైతులకు డా. ప్రీతిక సూచించారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న వరి రకాలను పండించి అధిక ఆదాయం పొందవచన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో అనూష, ఏఈఓ సౌమ్య, కళాశాల విద్యార్థులు జెన్నీ, త్రిశూల్, మహిళ రైతులు, రైతులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నీటి సమస్య పరిష్కారానికి వెళ్లిన ట్యాంకర్‌కు అడ్డంకి

**ముస్తాబాద్ మే 19 (జనం సాక్షి)**
ముస్తాబాద్ మండల కేంద్రంలో పట్టణంలోని ఎనిమిదో వార్డులో బోరు చెడిపోవడంతో తాగునీటి సమస్య తలెత్తింది.ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు అధికారులు వాటర్ ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేపట్టారు.అయితే సోమశేఖర పిల్ల హాస్పిటల్ సమీపంలో కొంతమంది మోరిని ఆక్రమించడంతో ట్యాంకర్ మోర్లోకి జారి ఇరుక్కుపోయింది.దీంతో కొంతసేపు అక్కడ రవాణాకు అంతరాయం ఏర్పడింది.మోరులపై అక్రమ కబ్జాలు,సరైన నిర్వహణ లేకపోవడమే ఇలాంటి ఘటనలకు కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు.వెంటనే మోరులను శుభ్రపరచి ఆక్రమణలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

## పిన్షన్ లబ్ధిదారుల ఇంటింటికి తిరిగి సేవలు అందిస్తున్న సర్పంచ్

**ముస్తాబాద్ మే 19( జనం సాక్షి)**
ముస్తాబాద్ మండలం మోర్రాయిపల్లే గ్రామ సర్పంచ్ మేంగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెన్షన్ లబ్ధిదారుల ఇంటికి వెళ్లి నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులు వికలాంగులు, వితంతువులు ఇంటికి వెళ్లి ఫోటో కార్యదర్శి తొ పూర్తి వివరాలు స్వీకరిస్తూ పెన్షన్ లబ్ధిదారుల సేవా కార్యక్రమాన్ని పరిశీలించి ఇప్పటివరకు పూర్తి అయినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, కరోబార్ మేంగని శీను ఇంటింటికి వెళ్లి నెట్ నుంచి చేనుత సేవలు అందిస్తున్నారు



## సుందరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తాం
## మిల్కూరి వాసుదేవరెడ్డి

**కరీంనగర్ టౌన్, మే 19 ( జనం సాక్షి)**
కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా సీపీఎం జిల్లా కార్యాలయంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ సుందరయ్య స్ఫూర్తితో జిల్లాలో బలమైన ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు.సుందరయ్య పేదల పక్షపాతి, కార్మిక-కర్షక ఉద్యమ నాయకుడని కొనియాడిన ఆయన, కులమతాలకు అతీతంగా సమ సమాజ స్థాపన కోసం జీవితాంతం పోరాడారని పేర్కొన్నారు. తన ఆస్తులను పేదలకు పంచి, నిరాడంబర జీవనం గడిపిన మహనీయుడిగా గుర్తుచేశారు.వీర తెలంగాణ సాయుధ పోరాటంలో పేదలను ఏకం చేసి పోరాటాలు నడిపిన యోధుడిగా సుందరయ్య సేవలను ప్రశంసించారు. మతతత్వ రాజకీయాలు దేశానికి ప్రమాదకరమని సుందరయ్య అప్పుడే హెచ్చరించారని, ప్రస్తుతం బీజేపీ మత రాజకీయాలతో ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొడుతోందని విమర్శించారు.ప్రజా సమస్యలపై సుందరయ్య ఆశయాలతో ఉద్యమించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉప్పునూటి శ్రీనివాస్, సుంకర సంపత్, ఎడ్ల రమేష్, డి.నరేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి అరవింద్ కు లేదు..
## మెట్టుపల్లి పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ రైసుద్దీన్

మెట్టుపల్లి,జగిత్యాల జిల్లా జనం సాక్షి : మెట్ పల్లి కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు మహ్మద్ రైసుద్దీన్ ఆధ్వర్యం లో రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ కౌన్సిలర్లతోపత్రిక సమావేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు . ఈ పత్రిక సమావేశంలో పట్టణ అధ్యక్షులు మహమ్మద్ రైసుద్దీన్ గారు మాట్లాడుతూ నిన్ననిజామాబాద్ ఓఖ ధర్మపురి అరవింద్ మాట్లాడిన వాక్యాలను మెట్ పల్లి కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు తీవ్రంగా ఖడిస్తూ రేవంత్ రెడ్డి నికార్సైన కాంగ్రెస్ కార్యకర్త అని వారు కాంగ్రెస్ లోకి వచ్చిననుండి కాంగ్రెస్ గెలుపుపై అహర్నిశలు కష్టపడ్డారని 2023 లో కాంగ్రెస్ పార్టీని ఒంటిచేత్తో గెలిపించాడని రేపటి 2029 ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేయడమే తన లక్ష్యమని రేపటి రోజు కేంద్రం



లో బీజేపీ ని ఓడించే యుద్ధం లో రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషిస్తారని మీ లాంటి కుటిల రాజకీయాలని ఎండగట్టి ప్రజలముందు మీ బండారం బయటపెడుతున్నారు కాబట్టి నిన్నటి ప్రెస్ మీట్ లో బీజేపీ నాయకులు ఆత్మరక్షణ ధోరణిలో మాట్లాడి తమ అసమర్ధత బయటపెట్టుకోవడమే సువేంద అధికారి గురించి చెప్పడమని మెట్పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ తీవ్రస్థాయిలో అరవింద్ మాటలని ఖండిస్తున్నామని అన్నారు. ఈ సమావేశం లో మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి వైస్ చైర్మన్ ఒంకారి నవీన్ కౌన్సిలర్లు బత్తుల నరేష్ ఖాజా అజీమ్ పందిరి రమేష్ గుడిగంధుల అజయ్ రెబ్బస్ మహేష్ నునుగొండ నరేష్ షేక్ ముఖిమ్ .ఫసి బేగ్ మరియు యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పెంట ప్రణయ్ బర్ల వంశీ బర్ల సూరి తదితరులు పాల్గొన్నారు

# నవాబుపేట పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడిగా కాంతాల అజేందర్ రెడ్డి ఎన్నిక

**ఉపాధ్యక్షుడిగా ఠాకూర్ జితేందర్ సింగ్ తోపాటుమరో నలుగురు డైరెక్టర్ల ఎన్నిక**





చిగురుమామిడి మే19 (జనంసాక్షి): పొదుపు సంఘం నిధులను దుర్వినియోగం చేయకుండా సంఘం అభివృద్ధికి,సభ్యుల సంక్షేమానికి కృషి చేయాలని పురుషుల పొదుపు సంఘం కోహెడ సమితి అధ్యక్షులు పిల్లి ప్రభాకర్ గౌడ్ తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట పురుషుల పొదుపు సంఘం 14వ వార్షిక మహాసభ సంఘం అధ్యక్షులు కంది వేణు ఆధ్వర్యంలో సంఘ భవనంలో మంగళవారం పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ మహాసభలో అధ్యక్షులుగా కాంతాల అజేందర్ రెడ్డిని,ఉపాధ్యక్షులు ఠాగూర్ జితేందర్ సింగ్ ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు కాంతాల అజేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో పొదుపు సంఘం 2011లో స్థాపించడం జరిగిందని,ప్రస్తుతం దాదాపు 5వందల మందితో సొంత భవనంతో సంఘం అభివృద్ధి బాటలో నడుస్తుందని పేర్కొన్నారు.ప్రస్తుతం పొదుపు సంఘంలో 90లక్షల రూపాయలు ఉన్నాయని,వాటిని కోటి రూపాయలకు పైగా పొదుపు చేసి సంఘాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దుతానని చెప్పారు.తమపై నమ్మకంతో తనను 5వ సారి ఎన్నుకున్నందుకు పొదుపు సంఘం సభ్యులందరికీ వారు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు కూతురు సంపత్ రెడ్డి,దుర్గం వెంకటయ్య,బత్తిని సత్యనారాయణ,మర్రి బాలయ్య, సంధి రాంరెడ్డి,ఇనుగాల ఐలా రెడ్డి,ఠాకూర్ ధర్మేందర్ సింగ్,వంగ మల్లేష్,బత్తుల రాజేశం,సంఘ గణకులు గుర్రాల శ్రీనివాస్ రెడ్డి,ఎన్నికల అధికారి సకినాల రమేష్,సమితి ఘనకులు బత్తిని సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లి అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**ఎడపల్లి, మే 19 ( జనంసాక్షి ) :**



పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను నిరసిస్తూ ఎడపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుమ్ముల గంగాధర్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల పెట్రోల్ డీజిల్ ధరలను లీటరుకు మూడు రూపాయల చొప్పున పెంచడం సామాన్య ప్రజల పైన పెనుభారం తీవ్ర ప్రభావం చూపుతుందని అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుమ్ముల గంగాధర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పెరుగుదల గల్ఫ్ యుద్ధం వలన భారతదేశం పైన ప్రభావం చూపిందని ఈ ధరలు బడా పెట్టుబడిదారులకు ఆదాని,అంబానీల కంపెనీలకు మాత్రమే మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం డివిజన్ నాయకులు కాశ రవి, ఎల్ గంగాధర్, శ్రీపతి మల్లేష్, తోట నారాయణ, సిద్ధ పోశెట్టి, గోపాల్, కొండ్ర లక్ష్మణ్, అనిల్, దండం మోహన్, తాడెం రవి తదితరులు పాల్గొన్నారు.

## జిడికే.2వ గని ఆవరణలో మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం..



గోదావరిఖని, జనంసాక్షి : సింగరేణి సంస్థ నిర్దేశిత లక్ష్యాలను సాధించడమే ధ్యేయంగా సంస్థ ఛైర్మన్, ఆర్జీ.1 జియం లలిత్ కుమార్ అదేశాను సారం జిడికె 2 ఇంక్లైన్ నందు మన సంస్థ,మన గని, మన బాధ్యతలను వివరించే మల్టీ డిపార్ట్మెంట్ సమన్వయ సమావేశం మొదటి బదిలీ, రెండవ బదిలీలలో నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో సంస్థ సాధించిన ఉత్పత్తి, కార్మిక సంక్షేమం, గనుల్లో భద్రతా ప్రమాణాలు, ఈ ఆర్థిక సంవత్సరపు (2026-27) ప్రణాళికలు, కంపెనీ ఎదుర్కొంటున్న మార్కెట్ సవాళ్లపై ఉన్నతాధికారులు సుదీర్ఘంగా చర్చించారు.మల్టి డిపార్ట్మెంట్ కమిటీ సభ్యులు వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సింగరేణి లోని గనులు వాటి పని తీరు గురించి బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా, నెలల వారిగా నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించుటకు ప్రణాళికల గురించి వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం ఆర్.జి 1 ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి పెంపునకు తీసుకోవలసిన ప్రణాళికల గురించి వివరించారు. అనంతరం ఉద్యోగులచే రక్షణ ప్రతిజ్ఞ చేయించడము జరిగినది. ఈ సమావేశంలో ఏ.ఐ.టి.యు.సి గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రటరీ, మడ్డి ఎల్లయ్య, ఎజియం ఐ.ఇ.డి ఆంజనేయులు, ఏరియా ఇంజనీర్ రామ్మోహన్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, అధికారులు రాజన్న, బహ్మజీ రావు, స్టాటుటరి మేనేజర్ రమేష్, సియావొఇ సెక్రటరి కోలా మల్లేష్, గని యాక్టింగ్ మేనేజర్ జాన్సన్, పిట్ సెక్రటరి పొన్నాల వెంకటయ్య, సేఫ్టీ ఆఫీసర్ దొంత వెంకటేశ్వర్లు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**ఆర్మూర్,మే 19(జనంసాక్షి):**



ఆర్మూర్ పట్టణంలోని గుండ్ల చెరువు పక్కన గల కొండ ప్రాంతంలో గల ఓపెన్ ల్యాండ్లో గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు సీఐ సత్యనారాయణ గౌడ్ మంగళవారం తెలిపారు.స్థానికుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు.పోలీ?సులు తెలిపిన వివరాల ప్రకారం.. మగ వ్యక్తి సుమారు 40 సంవత్సరాల వయస్సు, బూడిద కలర్ ఫుల్ చొక్కా నీలం రంగు ప్యాంటు, జాజు కలర్ బూట్లు ధరించి ఉన్నాడు. మృతుడి ఎత్తు సుమారుగా 5.5 ఫీట్ల ఎత్తు, మృతదేహం కొద్దిగా ఉబ్బిపోయి ఉందని తెలిపారు.ఈ సంఘటనపై టౌన్ పోలీసు వారు కేసు నమోదు చేసి పంచనామా నిర్వహించి, మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మార్చురీలో భద్రపరచినట్లు తెలిపారు.మృతుడి వివరాలు తెలిసిన వారు ఎస్ హెచ్ ఓ నం. 8712659858,8712577705, పోలీసు స్టేషన్ నం: 8712659752 ను సంప్రదించాలని తెలిపారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్చర్ అకాడమి గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ శంకర్ ముదిరాజ్..

**- జాతీయస్థాయిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్చరల్ అకాడమి నిర్మాణం..**



గోదావరిఖని, జనంసాక్షి : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్చరల్ అకాడమికి నూతనకార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది, జాతీయ,గౌరవాధ్యక్షులుగా డాక్టర్ సి. హెచ్ శంకర్ ముదిరాజ్, ముఖ్య సలహాదారులుగా సూర్యదేవర వెంకటేశ్వరరావు, సూర్యదేవర జ్యోతి, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్చరల్ అకాడమికి నూతనంగా అధ్యక్ష కార్యదర్శులతో పాటు కోర్ కమిటీ సభ్యులను త్వరలోనే ఎన్నుకోవడం జరుగుతుంది,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తోపాటు కేరళ ,ఢిల్లీ ప్రాంతాల్లో రెండు దశాబ్దాలు ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టి, ,తమ కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్చరల్ అకాడమీని జాతీయస్థాయిలో విస్తరించేందుకు కార్యవర్గం నిర్ణయం తీసుకుంది, ఇందులో భాగంగా అన్ని రాష్ట్రాలలో కల్చరల్ అకాడమికి నూతన కార్యవర్గాలను ఎన్నుకోవడంతోపాటు జాతీయ స్థాయికి కూడా త్వరలోనే నూతన కార్యవర్గాన్ని కోర్ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరుగుతుంది.



## బిజిగిర్ షరీఫ్ దర్గా వద్ద సీసీ కెమెరాలను ప్రారంభించిన హుజురాబాద్ ఏసిపి మాధవి..

జమ్మికుంట, మే 19 (జనం సాక్షి): బిజిగిర్ షరీఫ్ దర్గాలో ఈనెల 28వ తారీకు నాడు జరిగే ఉరుసు ఉత్సవాల సందర్భంగా హుజురాబాద్ ఏసిపి మాధవి,జమ్మికుంట సిఐ రామకృష్ణ గౌడ్,బిజిగిర్ షరీఫ్ గ్రామ సర్పంచ్ రాచపల్లి వనజ-రాజయ్యలు కలిసి దర్గా కమిటీ వారు అమర్చిన పది సీసీ కెమెరాలను మంగళవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం దర్గా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఇక్బాల్ ఏసీపీ మాధవి, సిఐ రామకృష్ణ గౌడ్, సర్పంచ్ రాచపల్లి వనజ-రాజయ్య, వార్డు సభ్యుడు నయీముద్దీన్ లను శాలువాతో ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా ఏసీపీ మాధవి మాట్లాడుతూ దర్గాకు వచ్చే భక్తుల భద్రత కోసం దర్గా వద్ద సీసీ కెమెరాలు అవసరమని దర్గా కమిటీ కి వివరించగా వారు తక్షణమే స్పందించి సీసీ కెమెరాలు అమర్చినందుకు దర్గా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఇక్బాల్ ను ఏసిపి శాలువాతో సన్మానించి అభినందించినారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్, సభ్యులు సర్వర్, అలీ షరీఫ్, అజ్మత్, రెహాన్, అయాన్ తదితరులు పాల్గొన్నారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా వాహనాల తనిఖీ..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 19 (జనంసాక్షి).**

ప్రధాన రహదారులపై ప్రమాదాలు జరుగుతున్న క్రమంలో మంగళవారం వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ రాజు వాహనాల తనికిలు నిర్వహించారు.నంది కమన్ పరిసర ప్రాంతాల్లో వాహనాల తనికిలు నిర్వహించగా నాలుగు కార్లు, ఆటో, 5 ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారు మద్యం త్రాగి వాహనాలు నడుపుతున్న క్రమంలో వారిపై కేసు నమోదు చేసినట్లు ట్రాఫిక్ ఎస్ఐ రాజు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరుగుతాయని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా కూడా ప్రయాణం చేయవద్దన్నారు.ఆయన వెంట ట్రాఫిక్ హోంగార్డులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన ఎంపీడీవో

**ముస్తాబాద్ మే 19 (జనంసాక్షి)**

ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ రొడ్డ భాగ్యమ్మ భాను అధ్వర్యంలో ఉపాధి పనులను పరిశీలించిన మండల అభివృద్ధి అధికారి లచ్చలు ఉపాధి కూలీల పనులను పరిశీలించి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి కూలీలకు మంచినీళ్లు, ఒఆరెస్ , పాకెట్లో అందించాలి ఉపాధి కూలీల వద్ద టెంటు ఏర్పాటు చేయాలి ఎండ ఎక్కువ ఉండడం వలన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం వరకు పూర్తి చేసుకోవాలి కూలీలు ఇంటికి రావాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పరశురాములు, ఫుల్ అసిస్టెంట్, దుర్గ ప్రసాద్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## సెన్సెస్-2027 నిర్వహణలో భాగంగా కంప్యూటర్ల పంపిణీ




కామారెడ్డి ప్రతినిధి( జనం సాక్షి ) సెన్సెస్-2027 నిర్వహణకు సంబంధించి జిల్లా స్థాయిలో చేపట్టాల్సిన ఏర్పాట్లలో భాగంగా ఆర్డీవోలు, తహసీల్దార్లు (ఓపీలు), మున్సిపల్ కమిషనర్లు, ఛార్జ్ ఆఫీసర్లకు అవసరమైన సౌకర్యాల కల్పనలో భాగంగా మొత్తం 34 కంప్యూటర్లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సెన్సెస్?2027 కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అవసరమైన సమాచార సేకరణ, డేటా నమోదు ప్రక్రియను వేగవంతంగా, కచ్చితత్వంతో పూర్తి చేయాలని తెలిపారు.

## శివనామస్మరణతో మారుమోగిన బండారుపల్లి

**బోధన్, మే 19 ( జనంసాక్షి ) :**

బోధన్ మండలం బండారుపల్లి గ్రామంలో కొనసాగుతున్న సప్తహాలో శివనామ స్మరణతో మారు మ్రోగుతుంది. ఈ మేరకు గ్రామంలోని మహిళలు ఉదయమే మంగళ హారతులతో సప్తహకు చేరుకొని శివ నామాన్ని కొనసాగిస్తున్నారు. సప్తహ కేంద్రం వద్ద చిన్నారుల నుండి మొదలుకొని పెద్దల వరకు భక్తి భావంతో దేవదేవుడు శివుని కొలుస్తూ రోజును గడుపుతున్నారు. అనంతరం నిర్వహించే అన్నదానంలో సైతం పాలుపంచుకొని ప్రసాదాన్ని స్వీకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాడి సాయిలు, సప్తహ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులలో జిల్లా మొదటి స్థానంలో సుల్తానాబాద్ మండలం

**సుల్తానాబాద్,మే 19(జనంసాక్షి) :** ఉపాధి హామీ పథకంలో గ్రామానికి సరాసరి 138 లేబర్ తో పెద్దపల్లి జిల్లాలో సుల్తానాబాద్ మండలం మొదటి స్థానంలో ఉందనీ ఎంపీడీవో దివ్యదర్శనరావు తెలిపారు.ఇప్పటికీ,3700 మంది కూలీలు సుల్తానాబాద్ మండలంలో పనిచేశార న్నారు. ఈ సందర్భంగా 315 మంది కూలీల సమీకరణతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రేగడి మద్దికుంట ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ ను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దివ్యదర్శనరావు ఘనంగా సన్మానించారు.సుల్తానాబాద్ మండలంలో 200 పై కూలీలు పని చేస్తున్న గ్రామాలు కనుకుల 285 మంది కూలీలు, చిన్నకల్వల 270, మంది కూలీలు నారాయణపూర్ 250 మంది, కూలీలు గట్టేపల్లి 232 మంది కూలీలు పనిచేస్తున్నారన్నారు. సంబంధిత క్షేత్ర సహాయకులను, పంచాయతీ కార్యదర్శులను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.ఈ వేసవి కాలం ముగిసే వరకు ఉపాధి హామీ కూలీలను పెద్ద సంఖ్యలో సమీకరించి ఎక్కువ మందికి పని కల్పించేలా చూడాలని కోరారు. దీనికి సహకరిస్తున్న సర్పంచ్ లకు అందరికీ ఎంపీడీవో దివ్యదర్శనరావు,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



సుందరయ్య స్ఫూర్తితో వర్గ పోరాటాలను

# ఉదృతం చేయాలి

**- ఎరవెల్లి ముత్యంరావు సిఐటియు జిల్లా కార్యదర్శి**



**సుల్తానాబాద్,మే 19(జనంసాక్షి) :** పుచ్చలపల్లి సుందరయ్య 41 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం,సుల్తానాబాద్ రైస్ మిల్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ (సిఐటియు)ఆధ్వర్యంలో స్థానిక పూసాల పెద్దమ్మ గుడి వద్ద సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం జరిగిన వర్ధంతి సభలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు,దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వీర తెలంగాణ విప్లవ రైతాంగ సాయుధ పోరాట యోధుడు,ప్రముఖ పార్లమెంటేరియన్ పుచ్చలపల్లి సుందరయ్య నీ స్మరించుకోవడం అంటే నేడు భారతదేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థను అర్థం చేసుకొని కార్మిక వర్గ పోరాటాలను ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు.నేడు భారతదేశంలో కార్పొరేట్లు, పెట్టుబడిదారులు కలిపి చేస్తున్న దోపిడిని, కార్మిక వర్గం ఐక్యం కాకుండా కులం, మతం, ప్రాంతం, జాతి పేరుతో చీల్చుతున్న కుట్రలను పసిగట్టి కార్మిక వర్గం చైతన్య యుతంగా ఐక్యంగా సమరశీల పోరాటాలు,ఉద్యమాలు నిర్వహించాలని తద్వారా ఈ పెట్టుబడి దారి సమాజాన్ని నుండి కార్మిక వర్గాన్ని విముక్తి కోసం పోరాడాలని అదే సుందరయ్య కి అర్పించే నిజమైన నివ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ అధ్యక్షులు తాండ్ర అంజయ్య సుల్తానాబాద్ సిఐటియు మండల కో కన్వీనర్ మాతంగి రాజమల్లు,రైస్ మిల్ ఆపరేటర్ల సంఘం కార్యదర్శి నౌపుడ్ల బ్రహ్మచారి, అనంతుల శ్రీనివాస్, సదయ్య, లింగయ్య, రమేష్, ప్రసాద్, మహేష్, సుధాకర్ రావు,కుమార్, సతీష్, శ్రీనివాస్, రాజేశం, ప్రభాకర్, ఓదెలు, కొమురయ్య, మల్లేష్, తిరుపతి, మహేందర్, సంపత్, సురేష్,తదితరులు ఆపరేటర్స్ పాల్గొన్నారు.



# విద్యార్థులకు అవగాహన

**కామారెడ్డి ప్రతినిధి, మే 19 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన ? ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, జిల్లా కలెక్టర్ అనుమతితో జిల్లా యువజన సర్వీసులు మరియు క్రీడల శాఖ / పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10.30 నుండి కామారెడ్డి జిల్లా నైపుణ్యాభివృద్ధి కేంద్రంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎస్ రంగ వెంకటేశ్వర్ గౌడ్, ఆర్మీ కోచ్ రాజేష్ , పీఈటీలు , నైపుణ్యాభివృద్ధి విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు మరియు స్థానిక నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంలో యువత నైపుణ్యం అభివృద్ధి అనే అంశంపై కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనలో నైపుణ్యాన్ని పెంపొందించుకునే విధంగా వివిధ శాఖలు ఏ విధంగా తోడ్పాటు అందిస్తున్నాయో వివరించడం జరిగింది. రాబోయే రోజుల్లో అడ్వాన్సుడ్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వాడకం ఎక్కువగా ఉంటున్నందున ప్రతి ఒక్కరూ దానికి తగ్గట్టుగా తమ స్కిల్స్ ని డెవలప్ చేసుకోవాలని వక్తలు అన్నారు, యువజన సర్వీసుల శాఖ ద్వారా యువతకు మెరుగైన స్కేల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ని నిర్వహిస్తుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్ , సిబ్బంది, నైపుణ్యాభివృద్ధి కన్వీనర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





# మిడ్ మానేరులో అక్రమ మట్టి రవాణా: జేసీబీ, 4 ట్రాక్టర్ల సీజ్

**బోయిన్ పల్లి మే 19 (జనంసాక్షి)** మిడ్ మానేరు రిజర్వాయర్ పరిధిలోని కొదురుపాక వద్ద మంగళవారం తెల్లవారుజామున అక్రమంగా మట్టి తవ్వకాలు జరుపుతున్న వాహనాలను అధికారులు సీజ్ చేశారు.రిజర్వాయర్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ ఇ ఇ గన్నా రాకేష్ ఆధ్వర్యంలో జరిగిన తనిఖీల్లో... ప్రభుత్వ అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్న ఒక జేసీబీ, నాలుగు ట్రాక్టర్లను పట్టుకున్నారు. ఎ ఇ ఇ రాకేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వాహనాల యజమానులు, డ్రైవర్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వేములవాడ రూరల్ సీఐ ఎం. శ్రీనివాస్ తెలిపారు.

# లక్ష్మీపూర్ విద్యార్థినికి ప్రతిభా పురస్కార్



**19 జనం సాక్షి జగిత్యాల జిల్లా క్రైమ్** ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పరీక్షల్లో ఫలితాల లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి ప్రతిభా పురస్కార్ అందడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు . జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరం లో పదో తరగతి ఫలితాల లో అత్యుత్తమ మార్కులు నక్క అంజలి అనే విద్యార్థిని 600 మార్కులకు గాను 565 మార్కులు సాధించిన సందర్భంగా మంగళవారం రోజున హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఐ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పురస్కార్ అవార్డును అందుకుంది.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మద్దెల సరోజన ని నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, తెలంగాణ విట్టల్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎస్ రవీందర్ తదితరులు హాజరయ్యారు.

# అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న ఆటో కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలి

**ఎల్లారెడ్డిపేట, మే 19, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమాల గ్రామంలో ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న ఆటో డ్రైవర్ పాముల భాస్కర్ అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోగా ఆ కుటుంబాన్ని మంగళవారం తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులు పరామర్శించి సహాయం అందించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు సతీష్, భాస్కర్, మజీద్ మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ అధినేత కవితక్క పిలుపు మేరకు ప్రజలకు సేవ చేయడానికి ముందుండాలనే లక్ష్యంతో నిరుపేద ఆటో కార్మికుడు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోగా ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. ఆటో కార్మికులను ఆదుకుంటామని ప్రభుత్వం, ప్రతిపక్షాలు హామీలు ఇవ్వడం జరుగుతుందని ఆ హామీల ప్రకారం ఈ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత అన్ని పార్టీలపై ఉందన్నారు. తండ్రి బాలమల్లు మృతిచెందగా దినకర్మ రోజే పాముల భాస్కర్ ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. మృతునికి తల్లి ఎల్లవ్వ, భార్య పద్మ, చిన్నారులు కూతుర్లు భవిష్య, ఆద్య, కొడుకు సామ్రాట్‌లు ఉన్నారు. ఈ నిరుపేద కుటుంబాన్ని అన్ని పార్టీల నాయకులు ముందుకొచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు సయ్యద్ జావిద్, అశోక్, భూపతి, ఉమేష్, రఫీక్, రమేష్, మోమిన్, బద్రి, మౌల, దేవరాజు, యూసుఫ్, ప్రభాకర్ రెడ్డి, ఆంజనేయులు, షారుక్, మర్తన్నపేట సత్తయ్య గౌడ్, పాష, మహ్మద్, ఆటో కార్మికులు ఆరేటి సంతోష్, కదిర రవి, రేండ్ల దేవయ్య, పిల్లి సమ్మీ, పాముల భాను, సతీష్, సాగర్, రవిలు పాల్గొన్నారు.



# నేడు "దక్షిణకాశీ"లో మహారుద్రపారాయణం ప్రత్యేక అభిషేకాలు

**భిక్కనూరు మే 19 (జనం సాక్షి మండల ప్రతినిధి)** మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీసిద్ధరామేశ్వర స్వామి స్వయంభులింగ మహాక్షేత్రంలో బుధవారం రోజున శ్రీశ్రీశ్రీ మాధవనంద స్వామి వారి ఆధ్వర్యంలో మహారుద్ర ప్రారాయణం, శ్రీసూక్త పారాయణం, అదేవిధంగా స్వామివారికి లక్ష పుష్పార్చనతో పాటు 350 కిలోల మామిడిపండ్ల రసంతో స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహిస్తున్నట్లు, దేవాలయ కార్య నిర్వహణ అధికారి పి.శ్రీధర్ తెలిపారు, ఈకార్యక్రమా నికి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అభిషేక కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా దేవాలయం కమిటీ చైర్మన్ తాటిపాముల లింబాద్రి. వైస్ చైర్మన్ అందే దయాకర్ రెడ్డి. కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించబడుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# కోడిపందెంల స్థావరాలపై డిసిపి రామ్ రెడ్డి ఆధ్వర్యంలో మెరుపు దాడి







- దాడిలో 14 మంది నిందితులు,అదుపులోకి!
- ఫలించిన పోలీస్ రె క్కీ,ఆపరేషన్
- ఆరు కోడి పుంజులు, ఆరు కత్తులు,13 మొబైల్ ఫోన్స్,ఏడు ద్విచక్ర వాహనములు,ఒక ఎర్టిగా వాహనం సీజ్,40 వేల నగదు స్వాధీనం
- శివ పల్లి బోడ గుట్ట వద్ద రహస్యంగా చట్ట విరుద్ధంగా కోడిపందాలు
- ఎంతో కాలంగా నడుస్తున్న వైనం
మూడు రోజుల రెక్కీ నిర్వహించి,మారు వేషంలో డిసిపి భూక్య రామ్ రెడ్డి
- జిల్లా వ్యాప్తంగా హర్షాతి రేఖలు,సూత్రధారులు,నెంబర్ వన్ దుగ్యాల కార్తీక్ రెడ్డి
- నెంబర్ 2 గడ్డం రాకేష్,పాత నేరస్తులు నలుగురు
- అనతి కాలంలోనే చేదించిన పోలీసులు!
- శభాష్ ఏసిపి గజ్జి కృష్ణ

**సుల్తానాబాద్,మే 19(జనంసాక్షి) :**
గత కొంతకాలంగా ఎలిగేడు మండలం శివ పల్లి గ్రామ శివారులో నీ బోడగుట్ట వద్ద, రహస్యంగా చట్ట విరుద్ధంగా నిర్వహిస్తున్న కోడి పందాలపై పెద్దపల్లి డిసిపి భూక్య రామ్ రెడ్డి, ఏసిపి గజ్జి కృష్ణ ఆధ్వర్యంలోని, ఇద్దరు సిఐలు రంజిత్ రావు ప్రవీణ్ , ఎస్సైలు చంద్రకుమార్ సనత్ రెడ్డి, మధుకర్, శ్రీధర్, నరేష్, సంబంధిత పోలీస్ స్టేషన్లో సిబ్బంది తో మూడు రోజుల రెక్కీ నిర్వహించి చేసిన ఆకస్మిక,మెరుపు దాడిలో 14 మంది కోడిపందెం నిర్వహిస్తున్న నిందితులను ఒకేసారి అదుపులోకి తీసుకొని పోలీసులు సంచలనం సృష్టించారు.ఎన్నో సంవత్సరాలుగా శివ పల్లి లో జరుగుతున్న కోడిపందాలను నియంత్రించడం కోసం ఎంతో శ్రమించిన ఫలితాలు రాలేదు, మూడు రోజులు శివ పల్లి బోడగుట్ట ప్రాంతం మొత్తం పోలీస్ బలగాలతో మోహరించి, ఒక్క వ్యక్తిని కూడా వదలకుండా పక్క సమాచారంతో దాడులు నిర్వహించారు. దాడిలో 14 మంది కోడి పందెం నిందితులు, దుగ్యాల కార్తీక్ రావు శివ పల్లి, ఓజ్జ శంకర్ శివ పల్లి, పొన్నాల రాజు శివ పల్లి, బత్తుల రాజు పెద్దపల్లి, సల్లూరి పవన్ మందమర్రి, గడ్డం రాకేష్ ఇందారం, పొట్లపల్లి మనోహర్ గోదావరిఖని, ఎండి రహీం గోదావరిఖని ,వెన్న రవీందర్ ఇందారం, వేల్పుల సతీష్ ఇందారం,పులి నాగరాజు పెద్దపల్లి, కొల్లూరి మహేష్ రామగిరి, ఎండి సమా ద్ టేకుమట్ల, జైపూర్ సింగారపు అనిల్ వర్మ పెద్ద పల్లి,లను అదుపులోకి తీసుకున్నారు. వారితోపాటు ఆరు పందెం కోసం ఉపయోగించిన కోడి పుంజులు, ఆరు కత్తులు,13 మొబైల్ ఫోన్స్, 40 వేల నగదు, 7 ద్విచక్ర వాహనాలు ఒక ఎర్టిగా ఫోర్ వీలర్ స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు సుల్తానాబాద్ పోలీస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మంగళవారం, డిసిపి భూక్య రామ్ రెడ్డి ప్రకటించారు. 14 మంది పందెం కోళ్ల నిందితులలో గత కొంతకాలంగా పాత నేరస్తులుగా ఉన్నటువంటి నలుగురు వ్యక్తులు ఓజ్జ శంకర్ ఎండి రహీం సతీష్ పొన్నాల రాజులపై గతంలో కేసులు నమోదు అయినట్లు తెలిపారు. పోలీసులకు అందిన పక్క సమాచారం ప్రకారం బోడ గుట్ట వద్ద రహస్య స్థావరంలో కోడి పందెములు నిర్వహిస్తున్నారన్న, సమాచారంతో పెద్దపల్లి డిసిపి భూక్య రామ్ రెడ్డి ఏసిపి గజ్జి కృష్ణ అలర్ట్ ఐ, మారు వేషాలలో మూడు రోజులుగా ఆ ప్రాంతాన్ని రాత్రింబవళ్లు ఎండలు సైతం లెక్కచేయకుండా గుట్టల ప్రాంతాన్ని అంతా పోలీసులు నిర్బంధించేలా చర్యలు చేపట్టి సఫలీకృతులయ్యారు.

ఈ ఆకస్మిక దాడులలో దాదాపు ఐదు పోలీస్స్టేషన్లకు సంబంధించిన హెడ్ కానిస్టేబుల్ కానిస్టేబుల్ ఏఎస్ఐలు పాల్గొని రెక్కిని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ పోలీస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో డిసిపి భూక్య రామ్ రెడ్డి మాట్లాడుతూ, కోడి పందెములు చట్ట విరుద్ధమని, వీటిలో పాల్గొనడం పందేలు నిర్వహించడం నేరమని, పోలీసులు ఎన్నో మార్లు హెచ్చరించిన పట్టించుకోకపోవడంతో,శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు, మూగ జీవాలను హింసించడం వాటికి కత్తులు అమర్చడం చట్టరీత్యా పెద్ద నేరం అని తెలిసిన, ధనార్జన కోసం అక్రమ మార్గంలో కొంతమంది నిందితులు,శివ పల్లి ప్రాంతాన్ని ఎంచుకొని పెద్ద ఎత్తున కోడిపందాలు నిర్వహిస్తుండడం, సాంప్రదాయాల పేరుతో చట్టవిరుద్ధ కార్యకలాపాలు చేయడం చట్టం క్షమించదన్నారు. పోలీసులు మండుటెండల్లో గుట్టల ప్రాంతాల్లో సంచరించి కోడి పందాల నిందితులు పారిపోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఆపరేషన్ను విజయవంతం చేయడంతో ప్రజలు పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.ఏసిపి గజ్జి కృష్ణ తన తల్లి అనారోగ్యం హైదరాబాదు నుండి హుటాహుటిన చేరుకొని రెక్కిలో పాల్గొని పోలీసులను అలర్ట్ చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. ఇట్టిరెక్కీలో సుల్తానాబాద్ సిఐ పొన్నమనేని రంజిత్ రావు పెద్దపల్లి సిఐ ప్రవీణ్ రెండు టీములుగా విడిపోయి పనిచేశారని, ఎసిపి గజ్జి కృష్ణ మూడవ టీం గా పట్టువదలని విక్రమార్కునిగా పనిచేశారని,తాను ఎప్పటికప్పుడు టీం లను అలర్ట్ చేస్తూ, కోడిపందాల స్థావరాలపై ఏకకాలంలో దాడులు నిర్వహించి సఫలీకృతం కావడం వెనుక ఉన్నటువంటి పోలీస్ అధికారులకు పోలీస్ సిబ్బందికి, విధి నిర్వహణలో ఉన్న గౌరవాన్ని కాపాడుకున్నారని తెలిపారు.కోడి పందెం నిందితులపై ఎనిమల్ యాక్ట్ 1960 తెలంగాణ గేమింగ్ యాక్ట్ 1974 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్కు తరలిస్తున్నట్లు తెలిపారు. మూడు రోజుల రెక్కీలో సాహసోపేత ధైర్యం చేసి న ఏసిపి గజ్జి కృష్ణకు, సీఐ పొన్నమనేని రంజిత్రావుకు, ప్రవీణ్లకు ఎస్ఐ చంద్రకుమార్, సనత్ రెడ్డి, మధుకర్, శ్రీధర్,నరేష్,లకు, సిబ్బందికి రివార్డులు అందజేస్తున్నట్లు డిసిపి భూక్యరామిరెడ్డి తెలిపారు. అంతేకాకుండా గంజాయి మత్తు పదార్థాలపై, పేకాట జూదంపై పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నట్లు తెలిపారు. ఎవరైనా సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే 100కు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.లేనియెడల డిసిపి ఏసిపి సీఐలకు ఎస్ఐలకు ఫోన్ చేసి నేరుగా సమాచారం తెలుపాలన్నారు. గంజాయి మత్తు పదార్థాలు అమ్మిన, సేవించిన పెద్ద నేరమని, పేకాట జూదం కూడా క్షమించరాని నేరమని తెలిపారు.విలేకర్ల సమావేశంలో ఎసిపి గజ్జి కృష్ణ, సుల్తానాబాద్ సిఐ రంజిత్ రావు, పెద్దపల్లి సిఐ ప్రవీణ్, సుల్తానాబాద్ ఎస్సై చంద్రకుమార్, జూలపల్లి ఎస్సై సనత్ రెడ్డి, ఎలిగేడు ఎస్సై మధుకర్, బసంత్ నగర్ ఎస్సై శ్రీధర్, ఎస్సై నరేష్ తోపాటు సుల్తానాబాద్ పోలీస్ సిబ్బంది మహేందర్ రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## పుస్తక పఠనమే అజ్ఞానాన్ని చీల్చే ఆయుధం

**- శ్రీదాస్యం లక్ష్మయ్య**

**- సమతా గ్రంథాలయానికి అమూల్యమైన పుస్తకాలను విరాళంగా అందించిన విశ్రాంత ఉపాధ్యాయులు-**

**- పుస్తక సంస్కృతిని పెంచాలని దుర్గం ప్రమీల నగేష్ పిలుపు**

**ఎన్టిపిసి,మే 19(జనంసాక్షి) :**
నేటి యాంత్రిక జీవనంలో, సోషల్ మీడియా ప్రభావంతో మనిషి జ్ఞానాన్ని పంచే పుస్తకాలకు దూరమవుతున్నాడని, అజ్ఞానాన్ని చీల్చి, విచక్షణను పెంచే ఏకైక ఆయుధం పుస్తక పఠనమేనని ప్రముఖ కవి, రచయిత, రిటైర్డ్ ఉపాధ్యాయుడు శ్రీదాస్యం లక్ష్మయ్య అన్నారు. రామగుండంలోని 'సమతా గ్రంథాలయం'లో జరిగిన కార్యక్రమంలో ఆయన దంపతులు తమ వ్యక్తిగత సేకరణలోని సుమారు 150కి పైగా విలువైన పుస్తకాలను గ్రంథాలయానికి విరాళంగా అందజేశారు.

ఈ సందర్భంగా శ్రీదాస్యం లక్ష్మయ్య మాట్లాడుతూ "ఉపాధ్యాయుడిగా నా జీవితకాలంలో సంపాదించిన ఆస్తి ఈ పుస్తకాలే. వీటిని నా గదిలోనే ఉంచుకుంటే ఒకరిద్దరికే పరిమితమవుతాయి. అదే గ్రంథాలయానికి ఇస్తే నలుగురికి జ్ఞానాన్ని పంచుతాయి. సమతా గ్రంథాలయం ద్వారా ఈ పుస్తకాలు విద్యార్థులకు, చదువుపై ఆసక్తి ఉన్న సామాన్యులకు అందుబాటులో ఉండటం నాకు ఎంతో తృప్తినిస్తోంది" అని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్లు కేవలం వినోదాన్ని మాత్రమే ఇస్తాయని, పుస్తకాలు మాత్రం ఆలోచనను, జీవితాన్ని నిర్మిస్తాయని ఆయన గుర్తుచేశారు.సమతా గ్రంథాలయ నిర్వాహకురాలు దుర్గం ప్రమీల నగేష్ మాట్లాడుతూ సమాజ మార్పు కోసం నిరంతరం తపించే శ్రీదాస్యం లక్ష్మయ్య దంపతులు తమకు పుస్తకాలను అందించడం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. "నిరక్షరాస్యతను, మూఢనమ్మకాలను రూపుమాపి, చైతన్యవంతమైన సమాజాన్ని నిర్మించడంలో గ్రంథాలయాలు కీలకం,లక్ష్మయ్య దంపతులవంటి మహనీయులు అందించిన ఈ పుస్తకాలు మా గ్రంథాలయానికి పెద్ద ఆస్తి. వీటిని విద్యార్థులు,యువత సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాల వైపు పయనించాలి" అని ఆమె కోరారు.సామాజిక సేవ, సాహిత్య రంగాల్లో శ్రీదాస్యం లక్ష్మయ్య దంపతుల నిరంతర కృషిని ప్రమీల కొనియాడారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య సతీమణి ఉపాధ్యాయుని గోదాదేవి సమత ఫౌండేషన్ చైర్మన్ దుర్గం నగేష్, పాల్గొన్నారు.



## దివ్యాంగుల మధ్య,చాతల అవినాష్ జన్మదినోత్సవ వేడుకలు

**- జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగుల హర్షం**

సుల్తానాబాద్,మే 19(జనంసాక్షి) : సుల్తానాబాద్ పట్టణానికి చెందిన,చాతల అవినాష్, తన జన్మదిన దివ్యాంగుల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగులు మనస్ఫూర్తిగా హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని వికాసం దివ్యాంగుల సెంటర్ లోచాతల అవినాష్, నిష్కల్మష మనసుకలిగిన దివ్యాంగుల మధ్య తనజన్మదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా చాతల శివ మాట్లాడుతూ, ఎటువంటి వేడుకలు అయిన హంగు ఆర్భాటాలు లేకుండా,వ్యర్థ మైనఖర్చులు చేయకుండా అమాయకమైన దివ్యాంగుల మధ్యలో సంబరాలు జరుపుకుని వారి కడుపు నింపితే వచ్చే ఆనందం చెప్పరానిద న్నారు.చాతల అవినాష్ చేతుల మీదుగా దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేయగా, పండ్లు స్వీకరించిన దివ్యాంగులు కరతాళధ్వనులతో హ్యాపీ బర్త్డే శుభాకాంక్షలు తెలుపుతూ సంతోషం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో చాతల శివ,పూసాల వేణు,దేశెట్టి రమేష్, సెంటర్ నిర్వాహకులు శ్రీనివాస్,సిబ్బంది, దివ్యాంగులు,తదితరులు పాల్గొన్నారు.

# లేఅవుట్ క్రమబద్ధీకరణకు ప్రభుత్వం రాయితీ సద్వినియోగం చేసుకోవాలి

## ○మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్



**సుల్తానాబాద్,మే 19(జనంసాక్షి) :**
రాష్ట్రంలోని ప్లాట్ల యజమానులకు తెలంగాణ ప్రభుత్వం మరో గొప్ప అవకాశం కల్పించిందని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ మంగళవారం,తెలిపారు.పెండింగ్లో ఉన్న లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం ఫీజుల చెల్లింపు పై ఏకంగా 25 శాతం భారీ రాయితీని ప్రకటిస్తూ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని,ఎల్ఆర్ఎస్ 2020 కింద దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్లాట్ యజమానులకు ఈ వెసులుబాటు ప్రభుత్వం కల్పించినట్లు తెలిపారు. అంతేకాకుండా,2026 మే 1 నుండి జూలై 31 వరకు మూడు నెలల కాలంలో ఫీజు చెల్లించే వారికి మాత్రమే,ఈ రాయితీ వర్తిస్తుందని ఈ అరుదైన అవకాశాన్ని ప్లాట్ల యజమానులు సద్వినియోగం చేసుకొని తమ ఆస్తులను క్రమబద్ధీకరించుకోవాలని కమిషనర్ తిప్పరాజు రమేష్ కోరారు. ప్రభుత్వశీ తాజా నిర్ణయంతో ప్లాట్ల యజమానులకు భారీగా ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని, ఇట్టి అవకాశాన్ని ఏ ఒక్కరూ వదులుకోవద్దన్నారు.

## పర్యావరణపై ప్రజల్లో చైతన్యం రావాలి




పెద్దపల్లి,మే 19(జనంసాక్షి) : పర్యావరణం పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం రావాలనిజాతీయ హరిత దళం జిల్లా కో ఆర్డినేటర్ గుళ్ళ అంజన్ కుమార్ తెలిపారు. 99 రోజుల పర్యావరణ అవగాహన కార్యక్రమంలో భాగంగా లక్ష్యంతో కూడిన వేసవి శిబిరం పెద్దపెల్లి మండలం అప్పన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో తెలంగాణ జాతీయ హరిత దళం సహకారంతో 99 రోజుల పర్యావరణ అవగాహన కార్యక్రమంలో భాగంగా లక్ష్యంతో కూడిన వేసవి శిబిరం ఘనంగా నిర్వహించారు. రక్షించడం-సంరక్షించడం-ప్రోత్సహించడం అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో స్థానిక పర్యావరణ సమస్యలపై చర్చలు నిర్వహించారు. ఉపరితల, భూగర్భ జలాల కొరత, జల వనరుల కాలుష్యం,గాలి కాలుష్యం, వ్యర్థాల నిర్వహణ సమస్యలు, ప్లాస్టిక్ కాలుష్యం, పరిశుభ్రత లోపం, పచ్చదనం తగ్గిపోవడం వంటి అంశాలపై అంజన్ కుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం పెంపొందించేందుకు స్కిట్స్, డ్యాన్స్ కార్యక్రమాలు నిర్వహించగా యోగా, డ్రాయింగ్ పోటీలు ఏర్పాటు చేశారు. పోటీలలో విజేతలైన విద్యార్థులకు పెద్దపల్లి జిల్లా విద్యాధికారి జి. శారద గారు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పిఎం. షేక్, వేసవి శిబిరం పీఎం, ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, జీవశాస్త్ర ఉపాధ్యాయులు శ్రీనివాస్, సురేందర్, వంగ అశోక్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమం ముగింపులో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో తాము భాగస్వాములు అవుతామని ప్రతిజ్ఞ చేశారు.

## ఐటీఐ కళాశాలలో స్కిల్ డెవలప్‌మెంట్ వర్చువల్ మీటింగ్ విజయవంతం

○ జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి.ఎ.సురేష్

○ హాజరైన 255 మందికి పైగా విద్యార్థులు



పెద్దపల్లి,మే 19(జనంసాక్షి) : ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లిలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో నిర్వహించిన స్కిల్ డెవలప్‌మెంట్ వర్చువల్ మీటింగ్ కార్యక్రమం విజయవంతంగా పూర్తయినట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఎ. సురేష్ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ వర్చువల్ మీటింగ్ కార్యక్రమానికి కళాశాల నుండి 255 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా హాజరయ్యారని, ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రస్తుత పోటీ ప్రపంచంలో అవసరమైన వివిధ స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు, స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ కోర్సుల గురించి పూర్తి అవగాహన కల్పించారు. వీటితో పాటు దేశ సేవలో భాగస్వామ్యం అయ్యేందుకు వీలుగా అగ్నివీర్ నియామకాలు, ఆర్మ్ ఫోర్సెస్, పారా మిలిటరీ ఫోర్సెస్‌లో ఉన్న విభిన్న కెరీర్ అవకాశాలు, ఉద్యోగాల గురించి విద్యార్థులకు సవివరంగా వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున్, వైస్ ప్రిన్సిపాల్, ట్రైనింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్లు,తదితరులు పాల్గొన్నారు.



## చందపల్లి లో 'రైతులకు శాస్త్రవేత్తలు'బి సాగు మెళకువలపై అవగాహన సదస్సు

పెద్దపల్లి,మే 19(జనంసాక్షి) : పెద్దపల్లి పట్టణం లోని చందపల్లి గ్రామంలో మంగళవారంరైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. పొలాస వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై సమగ్ర అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులకు సూచించిన ముఖ్యమైన అంశాలు:సేంద్రియ ఎరువుల ప్రాధాన్యత : యూరియా వంటి రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, నేల సారాన్ని పెంచే పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, జనుము సాగుపై దృష్టి సారించాలని కోరారు.దీనివల్ల భూమి ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు.పెట్టుబడి తగ్గింపు-అధిక దిగుబడి:లిలి శాస్త్రీయ పద్ధతులను పాటించడం ద్వారా అనవసరపు ఖర్చులను తగ్గించుకోవచ్చని, తద్వారా తక్కువ పెట్టుబడితోనే అధిక దిగుబడి సాధించవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ వి. రత్నాకర్ వివరించారు.క్షేత్ర పర్యటనల ఆవశ్యకత:లిలి కొత్త రకం విత్తనాలు, ఆధునిక యంత్రాల పనితీరుపై అవగాహన పెంచుకోవడానికి రైతులు తరచుగా ఆదర్శ పొలాలను సందర్శించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి (ఏ ఇ ఓ) టి. వినయ్‌లి మరియు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సదస్సు ముగింపులో రైతులు తమ సాగు సమస్యలపై శాస్త్రవేత్తలతో నేరుగా చర్చించి, సందేహాలను నివృత్తి చేసుకున్నారు.




## (సీపీఐఎం) పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సుందరయ్యకు ఘన నివాళి - (సిపిఐఎం) జండా ఆవిష్కరించిన కల్లేపల్లి అశోక్ సిపిఐఎం పార్టీ మండల కార్యదర్శి

పెద్దపల్లి,మే 19(జనంసాక్షి) : కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా (సిపిఐఎం) పార్టీ జెండా ఆవిష్కరించిన సీపీఐ(ఎం) నాయకుడు కల్లెపల్లి అశోక్, అనంతరం పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పించి సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రవల్లి ముత్యం రావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, నిరాడంబరతకు నిలువెత్తు రూపం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా, నాయకులు సిపెల్లి రవీందర్, జిల్లెల ప్రశాంత్,కుమ్మరి నవీన్ రాకేష్, శివాజీ,శ్రీనివాస్ రెడ్డి, మధు,అభి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి పట్టణ ప్రజలకు పోలీస్ వారి హెచ్చరిక..!



పెద్దపల్లి,మే 19(జనంసాక్షి) : వేసవి కాలంలో దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి పోలీస్ వారి సూచన.రాత్రి వేళల్లో ఆరుబయట గాని, దాబాలపై గాని కాకుండా, సురక్షితంగా ఇంట్లోనే నిద్రించవలసిందిగా సూచిస్తున్నాము.సెలవుల నిమిత్తం ఊరికి వెళ్లేవారు, ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేటప్పుడు, తమ వద్ద ఉన్న విలువైన ఆభరణాలను మరియు నగదును తమతో పాటు తీసుకెళ్లగలరు లేదా బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోగలరు.మీ ప్రాంతంలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు గమనిస్తే, వెంటనే పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచారం అందించగలరు.మీ భద్రతే మా లక్ష్యం.పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్.

# దొంగతనం కేసులో అంతర్రాష్ట్ర నిందితుడి అరెస్ట్

○ కారు, బైక్, బంగారు గొలుసు స్వాధీనం ○సిఐ కే .ప్రవీణ్ కుమార్



పెద్దపల్లి,మే 19(జనంసాక్షి) : పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడిన నిందితుడి అరెస్టుకు సంబంధించిన వివరాలను పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, రూరల్ ఎస్సై మల్లేశం వెల్లడించారు. మంగళవారం ఉదయం ఎస్సై మల్లేశం సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో కూనారం రైల్వే గేట్ ప్రాంతంలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వెంటనే అతడిని అదుపులోకి తీసుకుని విచారించారు.సరైన సమాధానాలు చెప్పకపోవడంతో పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా గతంలో చేసిన నేరాలను ఒప్పుకున్నాడనీ పెద్దపల్లి సిఐ కే ప్రవీణ్ కుమార్ కేసు వివరాలు వెల్లడించారు.

నిందితుడి వివరాలు : ఊరడి జనార్ధన్( 31) సం. గ్రామం రంగారెడ్డిగూడెం మండలం, పెద్ద అడిశ ర్లపల్లి,నల్గొండ జిల్లాకు చెందిన వ్యక్తి.స్వాధీనం చేసుకున్న వస్తువులు : రెడ్ కలర్ బలెనో కారు (నంబర్: టి ఎస్ 07ఎఫ్ ఎల్ 1111) వాహనం20 గ్రాముల బంగారు గొలుసునిందితుడు ఊరడి జనార్ధన్ డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కుటుంబ ఖర్చులకు సంపాదన సరిపోకపోవడంతో తన స్నేహితుడు తమ్మిశెట్టి వెంకటేష్, మాదారం గ్రామం, ముప్పాల మండలం, పల్నాడు జిల్లా తో కలిసి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నారు.గతంలో తాళాలు వేసి ఉన్న ఇళ్లను గుర్తించి రాత్రి సమయంలో చోరీలు చేసి దొంగిలించిన నగదు, బంగారాన్ని ఇద్దరూ పంచుకునేవారు. తర్వాత వెంకటేష్ అన్న తమ్మిశెట్టి మణికంఠ మాదారం గ్రామం, ముప్పాల మండలం, పల్నాడు జిల్లా ను కూడా కలుపుకుని ముగ్గురూ కలిసి దొంగతనాలు కొనసాగించాలని నిర్ణయించుకున్నారు. 2025 సెప్టెంబర్ నెలలో నల్గొండలో కారు అద్దెకు తీసుకుని వరంగల్,కరీంనగర్ మీదుగా పెద్దపల్లికి చేరుకుని, సుల్తానాబాద్ శివారులో ఒక ఇంటి వద్ద కనిపించిన స్కూటీని తీసుకుని నిమ్మనపల్లి గ్రామానికి వెళ్లారు.సెప్టెంబర్ 15 అర్ధరాత్రి ఒక ఇంటి తాళం పగులగొట్టి బీరువాలో ఉన్న బంగారం,వెండి ఆభరణాలను దొంగిలించారు.అనంతరం ముగ్గురూ గుంటూరు మీదుగా గోవాకు పారిపోయారు. అక్కడ కొంత బంగారాన్ని గుర్తు తెలియని వ్యక్తులకు అమ్మి వచ్చిన డబ్బులతో జల్సాలు చేశారు.దొంగిలించిన సొత్తులో తన వాటాగా వచ్చిన రెండు తులాల బంగారు గొలుసును తన వద్దే ఉంచుకున్నాడు.మరోసారి దొంగతనం చేయాలనే ఉద్దేశంతో అదే కారులో పెద్దపల్లికి వచ్చిన సమయంలో కూనారం రైల్వే గేట్ సమీపంలో పోలీసులు అనుమానంతో పట్టుకున్నట్లు సీఐ తెలిపారు.ఈ కేసు దర్యాప్తులో చాకచక్యంగా వ్యవహరించి నిందితుడిని పట్టుకోవడంలో కీలకపాత్ర పోషించిన పెద్దపల్లి సీఐ కె.ప్రవీణ్ కుమార్,పెద్దపల్లి రూరల్ ఎస్సై బి. మల్లేశ్,ఏఎస్ఐ తిరుపతి,హెడ్ కానిస్టేబుల్ ఆనంద్, పీసీలు ప్రభాకర్, పాగుల రమేష్, అనిల్‌లను రామగుండం పోలీస్ కమిషనర్,పెద్దపల్లి డీసీపీ,ఏసీపీలు అభినందించారు.

## బొమ్మ శ్రీరామ్ చక్రవర్తిని సన్మానించిన బిరుదు రాధాకృష్ణ



సుల్తానాబాద్, మే 19 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సహకార కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ని, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో,12వ వార్డ్ కౌన్సిలర్ అమీరిశెట్టి శ్రావణి--రాకేష్ తెలంగాణ మున్నూరుకాపు పటేల్ సంఘం రాష్ట్ర సోషల్ మీడియా సెక్రెటరీ దొడ్ల దేవేందర్ తదితరులు ఉన్నారు.